561

సంపుటము - VIII
నెం. 1

12 జూన్, 1995
సోమవారము,
(శక సం. 1917,
జేష్ఠ - 22)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. .. | 1 |
| 2. | సభ్యుల ప్రతిజ్ఞ లేక ప్రమాణ స్వీకారము. .. | 2 |
| 3. | సంతాప తీర్మాణం: ప్రొఫెసర్ ఎన్.జి. రంగాగారి మృతిపట్ల సంతాపము. ... | 2 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. కైలాస్ |
| | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్. |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదవ శాసనసభ

(మూడవ సమావేశము: మొదటి రోజు)

సోమవారము, 12 జూన్, 1995

(సభ ఉదయం 11·00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు):- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము· త్రాగడానికి మంచి నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు· ఒక వైపు పవర్ షార్టేజ్ వున్నది· మరొక వైపు ప్యాట్ పైన వర్తకుల ఆందోళన· ఈ విషయాల మీద ఎలాంటి చర్యలు లేవు· ఇవి చాలా ముఖ్యమైన విషయాలు·

శ్రీ కె· బాపిరాజు (అత్తిలి):- స్పైకోర్లోన్ వర్క్స్ గురించి కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము·

Mr. Speaker:- Today, I have received your Notices. One is Adjournment Motion and other one is 304. At the very outset, with the consent of the House,, I would like to take up the Swearing Ceremony of three Members and Condolence Motion of Sri Acharya N.G. Ranga. These two issues will be taken up today. the agenda listed for today will be takenup on 15th June, 1995.

Sri P. Janardhan Reddy:- Sir, what about our Adjournment Motion?

---

* An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Speaker:- I have received your Adjourment Motion and I received your 304 also. Your Adjournment Motion has been rejected. Your 304 is under consideration.

Sri P. Janardhan Reddy:- Sir, You please read the contents of the Notice.

Mr. Speaker:- This is with regard to scarcity of drinking water and power cut in the State. Now, Swearing Ceremony.

శ్రీ పి. జానార్ధన్‌రెడ్డి:- మేము ఇచ్చిన 304ను రేపు ఎలౌవ్ చేస్తారా?

Mr. Speaker:- It is under consideration. After Assembly Session, B.A.C., Meeting is there and it will be decided in the meeting.

సభ్యుల ప్రతిజ్ఞ లేక ప్రమాణ స్వీకారం

గౌరవ సభ్యులు శ్రీ హెచ్. అప్పయ్యదొర మరియు శ్రీ ఎన్. కిష్టప్పగారు ప్రమాణ స్వీకారం చేశారు.

సంతాప తీర్మానం
ప్రొఫెసర్ ఎన్.జి. రంగాగారి మృతిపట్ల సంతాపము.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు:- "గాంధేయవాది, అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ మరియు స్వాతంత్ర్య సమరయోధులు ప్రొఫెసర్ ఎన్.జి రంగాగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

మిస్టర్ స్పీకర్:- సంతాప, తీర్మానాన్ని ప్రతిపాదించడమయింది.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, విధిలిఖితం చాలా విచిత్రంగా వుంటుంది. కొంత మంది ఏమో బ్రతికి చచ్చిపోతారు, కొంత మంది చచ్చిపోతూ వుంటారు. అది మన

కళ్ల ముందు చూస్తూ వున్నాను. అదే విధంగా కొంత మంది మహానీయులు అవుతారు, కొంత మంది సామాన్య మానవులుగా నికృష్టంగా చచ్చిపోతారు. అది కూడా మనం కళ్ల ముందు చూస్తూ వున్నాము. ఈనాడు ఆచార్య రంగాగారు దివంగతులు అయ్యారు అంటే వారు చనిపోయి కూడా ఏ విధంగా వారి సేవలు దేశానికి, జాతికి అంకితం అయ్యాయో, ఏ విధంగా ప్రజాస్వామ్య విధానానికి అంకితం అయ్యాయో, ఆ మాట వారు మిగిల్చి వెళ్లారు. రంగాగారి మాదిరి ఆదర్శంగా, ప్రజా సేవకు అంకితం కావాలి. స్వార్థం లేకుండా దేశ సౌభాగ్యానికే ఆలోచనా దృష్టి వుండాలనేది వారు మిగిల్చి వెళ్లిన పవిత్రమైన విధనంగా తమ ద్వారా అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఆయన పెద్ద మేధావి, ఆర్థిక శాస్త్రవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. అన్ని విధాలుగా కూడా ఎంతో ఉత్తమోత్తముడిగా, రాజకీయపరంగా ఒక ప్రత్యేక శిక్షణాశాలను కూడా వారు ప్రారంభించిన విషయం అందరికి తెలుసు. ఆ శిక్షణాశాలకు వెళ్లిన వాళ్లలో కొంత మంది పోయారు, కొంత మంది మిగిలి వున్నారు. రాజకీయంగా శిక్షణ ఇచ్చి, ఏ విధంగా దేశ సేవకు వినియోగించబడాలో పూర్తిగా నిర్వచనం చెప్పిన మహానీయుడని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఆయన మన శాసన సభ్యుడు కాకపోవచ్చు కాని, మన జాతికి, మన తెలుగువారికి ప్రత్యేకమైన ప్రతిష్ట తెచ్చిన మహానీయుడిగా మనందరం కూడా తెలుగు వారికి ప్రత్యేకమైన ప్రతిష్ట తెచ్చిన మహానీయుడిగా మనందరం కూడా వారిని అభినందించక తప్పదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆయన ఎన్నో గ్రంథాలు రచించారు. విదేశాలకు వెళ్లి ఎంతో ఉత్తమోత్తమమైన చదువులు చదివారు. పద్మవిభూషన్ బిరుదు కూడా సంపాదించాడు. ఎంతో ఉత్తమమైన చదువులు చదివి, ఎన్నో బిరుదులు సంపాదించినా కూడా ఏ మాత్రం గర్వం లేకుండా, అడంబరం లేని మనిషిగా ఆయనను నేను పర్సనల్‌గా చూశాను. నేను రంగాను అని ఆయన చెప్పలేదు. చెప్పుకోలేదు. నాకు తెలిసినంతవరకు ఆయన అలా బ్రతకలేదు. సినిమానటుడిగా ఆయనతో నాకు పరిచయం వున్నది. నేను సినిమానటుడిగా కాక ముందు కూడా ఆయనతో నాకు పరిచయడం వున్నది. ఈ రెండు సార్ల పరిచయంతో వారిని ఏ విధంగా అర్థం చేసుకోగలిగాననేది కూడా గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియ జేయాలనుకుంటున్నాను. నేను బి.ఎ. ప్యాస్ అయినప్పుడు మా మామగారి ఇంటికి వెడితే ఆయన మద్రాసులో రంగాగారు వున్నారు, ఆయన దగ్గరకు వెళ్లి డీటైల్స్ యివ్వమని ఒక ముసలాయనకు నన్ను అప్పగించారు. "నువ్వు ఏదో ఉద్యోగానికి పెట్టావని తెలిసింది కాబట్టి ఇదుగో పచ్చ నోటు తీసుకుని వెళ్ళు" అన్నారు. పచ్చ నోటు అంటే ఆ రోజులలో వంద రూపాయల నోటు. మా మామగారు వంద రూపాయల పచ్చ నోటు తీసుకుని, పెద్దయ్యగారు మా అల్లుడుగారిని తీసుకువెళ్లి రంగాగారికి చూపించు అని పంపించారు. ఆ రోజు మద్రాసుకు ట్రెయిన్ ఛార్జి రు. 5-80 పైసలు. నేను సిల్వన్ గార్డెన్, రోడ్ నెం. 3లోని రంగాగారి దగ్గరకు వెళ్లాను. నేను అది మరచిపోలేను. ఎందుకంటే అది నా మనసులో గాఢంగా ముద్రించబడిందని కూడా మనవిచేస్తున్నాను. నాతో వచ్చిన పెద్దాయన ఆరున్నర అడుగుల పొడుగు వుండే పెద్ద మనిషి. గేటు దగ్గర ఎంతో మంది వున్నా ఆయన నా చెయ్యి పట్టుకుని నన్ను లోపలికి లాక్కుపోయారు. అప్పుడు రంగాగారు కూర్చుని వున్నారు. ఏరా బాబూ రంగా, మా వాడిని తీసుకువచ్చాడు చూడు అని పరిచయం చేశారు. వీడు ఒక ఎస్.ఐ. ఉద్యోగానికి ధరఖాస్తు పెట్టాడు. ఎస్.ఐ. ఉద్యోగము కావాలి, అధికారం అంతా నీ

చేతులలో వున్న మనిషివి కాబట్టి నువ్వు చెబితే పని అవుతుంది. చేసి పెట్టాలి, నువ్వు చేసి పెడతావనే నమ్మకంతో ఇంత దూరం డబ్బు ఖర్చు పెట్టుకుని వచ్చామని చెప్పడం జరిగింది. అప్పుడు రంగాగారు పక, పకా నవ్వారు. నన్ను చూసి ఎవడు అన్నారు. నందమూరి పెద్ద రామస్వామి మనవడు, లక్ష్మయ్యగారి కొడుకు అని పెద్దాయన చెప్పారు. అప్పుడు రంగాగారు అదేమిటయ్యా, వీడుకూడా వ్యవసాయం చేసుకుంటే సరిపోదా, ఉద్యోగము ఎందుకు అని పట్టుక్కున అన్నారు. నేను నివ్వెర పోయాను. నేను, ఆనాడు కాస్త ఆవేశం

11.20 ఉ. వున్న వ్యక్తిని. బయటకు పోయాను. ఆయన ఎంతో పెద్దాయన. ఎంతో గౌరవం వున్నది. కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నాడు, ఈయన చెప్పితే మాట చెల్లుతుంది అనే నమ్మకంతో మా మామగారు నాకు పచ్చనోటు యిచ్చి, ఖర్చు పెట్టి నన్ను తీసుకువచ్చిన తరువాత యీ మాట అన్నారు అంటే నాకు చివుక్కుమన్నది. నాకు పెళ్ళున కొట్టినట్లయింది. నేను వెళ్ళిపోయాను – కక్కుర్తిపడి ఉద్యోగం కోసం వెళ్ళినట్లు పని చేసుకోలేడా, వ్యవసాయం చేసుకోలేడా వీడి ఉద్యోగం కోసం వచ్చావా నీవు అని అన్నాడు. నేను తలపైకి ఎత్తలేదు, నేను యీ విధమైన మనిషిని చూశాను. వారు ఎంతమందికి అనుభవం వుందోనాకు తెలియదుగాని నేను చూశాను. నేను చెప్పగలుగుతున్నాను. ఏ విధంగా వ్యవసాయం అనేది మోజుగా వున్నది. వ్యవసాయం అంటే, వ్యవసాయం చేసేవారు, రైతులంటే ఏ విధమైన ఆదరణ వుందో తెలిసిందే. ఆనాడు బ్రిటిష్ ఉద్యోగం అంటే ఏవిధమైన యేహ్యభావం వుందో తెలిసిందే. పూర్తిగా, మనసులో గాఢంగా ఎన్నటికీ వున్నటువంటి ముద్రగా మనవి చేస్తున్నాను. రెండవ విషయం ఏమిటంటే, నేను సినిమానటున్ని అయ్యాను. ఆయనకు మనసులో రామారావు అంటే వుండేది ఏమోగాని నాకు తెలియదు. నేను "తాతమ్మ కల" తీశాను. అందరూ చూశారు. కొంత మంది పట్టారో కొంత మంది పట్టులేదో నాకు తెలియదు. అది రైతులకు సంబందించింది. రైతులు పూర్తిగా ఏవిధంగా కష్టపడుతున్నారు, గౌరవంతో బ్రతుకుతున్నారు? ఏ విధంగా వుండాలి? ప్రభుత్వం ఏవిధంగా, సరిగా సహాయం చేయలేదనే విషయతో చిత్రం తీయడం జరిగింది. గౌరవనీయులైన కాంగ్రెసు వారు క్షమించాలి. దాన్ని నిషేధించే వరకు నిద్ర పోలేదు. బాన్ చేసింది. That was a revolutionery picture, and it has been banned. ఆ విధంగా వున్నప్పుడు ఒకసారి గుంటూరులో పెళ్ళికి వెళ్ళాను. బహుళంగా, తీవ్రంగా వున్నదీ ఆంధ్ర, తెలంగాణా ప్రతిఘటన, ఆయన మమూలుగా పంచె కట్టుకుని, మామూలుగా ఒక పైజామా, హాఫ్ షర్టు వేసుకుని కూర్చున్నాడు, నేను ఆయన ప్రక్కన కూర్చున్నాను. రంగాగారు నమస్కారం అన్నాను. తాతమ్మకల చూస్తే బాగుంటుంది, నేను చూడలేదు, మావారు చాలా బాగా ఉందని చెప్పారు. ఎంతో, ఆవేశంతో, రైతుల హక్కులను రక్షించడం కోసం నీవు తీశావు, ఆంధ్రదేశంలో రైతులకు యీ విధమైన ఖర్మ పట్టింది, రైతులు పండించిన కూడు అయితే తింటున్నాం గాని ఎందుకు యీ విధంగా అన్యాయం చేశారనీ అడుగుతున్నావు, చాలా బాగావున్నదని అన్నారు. వీరి తత్వంతో ఆలోచించినట్లయితే అందరిచేత ప్రేమించడానికి ఏ అర్హత వుందో మనకు తెలుసని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. నేను రాజకీయాల విషయం మాట్లాడడం లేదు. I am trying to speak above the Party Politics. The country has lost one Great Man. రాజకీయాలకు అతీతంగా చెపుతున్నాను.

మృతిపట్ల సంతాపము.

ఒక విజ్ఞుడు మన రాష్ట్రం కోసం, దేశం కోసం పాటుపడిన మహా వ్యక్తిని పోగొట్టుకున్నాం. అయన ఏ పార్టీకి చెందినా ఏ పని చేశారనే విషయాలను నేను ముట్టుకోవడం లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆయనను పోగొట్టుకున్నాం. పెద్దలు ఎంతో మందిని మనం పోగొట్టుకున్నాం. అందరితోపాటు గౌరవనీయులైన రంగాగారిని పోగొట్టుకున్నాం. వారి కుటుంబానికి తీవ్రమైన సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. కాబట్టి, ఆయన ఎంతో త్యాగం చేసారు. మన దేశాభ్యుదయానికి కష్టపడే కార్మిక జీవితాలు అధికారంలోకి రావాలని, అధికారం నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఆ విధంగా బలి అయిపోయాడు. మీకు తెలుసు, ఆయన భార్య కూడా త్యాగమూర్తి. రంగా గారితో వచ్చిన వారికి భోజనాలు పెట్టడం జరిగేది. ఉచితంగా రాజకీయ శిక్షణ యిచ్చి పంపించడం జరుగుతూ ఉండేది. ఆ విధంగా కృషి చేశారు. సరైన రాజకీయంలో వుండి ఆయన మంత్రి పదవి యిస్తామంటే కూడా అక్కరలేదు అన్నారు. He sacrificed every thing for the nation. కాబట్టి, పదవులు ఆశించి రాలేదు. నా దేశం కోసం నేను వచ్చాను. ఇంగ్లాండులో చదువుకొని వచ్చాను. ఇక్కడ ఉద్యోగం చేయదలచుకోలేదు. ఆయన లెక్చరరుగా రాజీనామా చేసి వచ్చారు. ఏది అయినా సరే నా విజ్ఞతతో, నాయొక్క శ్రమతో నా దేశానికి సహాయపడాలనే ఉదేశ్యంతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. మొదటి స్వాతంత్ర్య సభకు అక్కడికి వెళ్లినప్పుడు గాంధీగారి టోపి — He is first man to go with the Gandhian Cap. అటువంటి దేశభక్తి గలిగిన మహానుభావుడు – ఎవరికీ జంకని వ్యక్తి. ఎవరు ఏమి అనుకుంటారు అని అనుకునేవాడు కాదు. తన భావం, తన ఉదేశ్యం కోసం పూర్తిగా బలి అయిపోయి త్యాగం చేశారు. ఆ విధంగా నిష్కల్మషంగా నిష్కల్మషమైన సిద్ధాంతంతో దేశానికి సేవ చేశారు. రాజకీయమైన ఖ్యాతి తీసుకువచ్చారాయన. ఆయన జీవితమే ఒక నిదర్శనము అని మనవి చేస్తున్నాను. అటువంటి మనిషి ఎంత వయస్సు వచ్చిందని కాదు. ఎప్పుడూ వుండాలనే కోరుకుంటాను. పోయినా వుండాలని అనుకుంటాము. మనకు అదర్శం వారి జీవితం. వారి భావాలు అదర్శం. వారు చేసిన పని ఆదర్శం. కాబట్టి, ఆదర్శ జీవితాలు అయిన కొంతమంది మనుషులను అట్టి పెట్టుకుంటాము. కాబట్టి, అదే పోకడలో అదర్శ జీవితాలైన యినాడు శాశ్వతంగా సమాజంలో స్థానాన్ని మిగుల్చుకుని వెళ్లాడో వారి పట్ల నాకు కలిగిన భక్తిభావం వ్యక్తం చేస్తున్నాను. కాబట్టి, యిది దుర్దినమో, మంచి దినమో నేను చెప్పలేను. ఎందుకంటే, మానవుడు పుట్టిన తరువాత చచ్చిపోతాడు; శాశ్వతంగా వుండం. మనం చేసిన పనులు మిగులుతాయి. కాబట్టి, మనం ఏమి పనిచేశాము? చావడం తప్ప, మనం పేరు మొత్తం తీసుకుపోతున్నామా? యీనాడు సమాజంలో వుండేవారు ధర్మవిధానం కాబట్టి, వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. వారు యీవిధంగా దివంగతులైనందుకు పూర్తిగా మా పార్టీ తరఫున సానుభూతిని వ్యక్తం చేస్తూ యి సంతాప తీర్మానాన్ని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

"స్వస్తి ప్రజాభ్యాం పరిపాలయంతాం
న్యాయేన మార్గేన మహి మహిషాం
గో బ్రాహ్మణో సుఖోస్తు నిత్యం
లోక సమస్తాం సుఖినో భవంతు"

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ముఖ్యంగా నిన్న బిజినెస్ ఏది అయితే పంపడం జరిగిందో అది చూసిన తరువాత మాకు సహజంగా అనిపించింది. 60 సంవత్సరాలపాటు పార్లమెంటరీ సభ్యుడుగా వున్న ఎన్.జి. రంగాగారు దేశం కోసం, రైతుల కోసం ఎంతో సేవచేసిన వ్యక్తి. ఈ రోజు కార్యక్రమంలో కొత్తగా ఎన్నుకోబడిన శాసనసభ్యుల ప్రమాణస్వీకారంతో పాటు క్వశ్చన్ అవర్ కూడా పెట్టి, వారి సంతాప తీర్మానాన్ని కూడా ప్రతిపాదించడం మాకు బాధకలిగించింది. ఈరోజు రాగానే రంగాగారి సంతాప తీర్మానం తీసుకోవడం మీరు ఒప్పుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, వేరే కార్యక్రమాలు తీసుకోకుండా వున్నందుకు సంతోషం. ఆచార్య రంగాగారు స్వాతంత్ర్య సమరయోధులు, రైతు బాంధవ్యులు, వారు 8 జూన్, 1995న వారి స్వగ్రామమైన నిడుబ్రోలు, గోభూమిలో కన్ను మూయడం జరిగింది. సాయంత్రం 4.30 ని. లకు కన్ను మూసారు. ఆచార్య రంగాగారు 7 నవంబరు, 1990న నిడుబ్రోలులో జన్మించారు. వారి వయస్సు 95 సంవత్సరాలు. ఆచార్య రంగాగారు చిన్నప్పటినుండి కూడా రైతు బాంధవుడు, కార్మికుల బాంధవుడు, పేద ప్రజలపై వారికి ఎంతో ప్రేమాభిమానాలున్న సంగతి మనందరికి తెలిసిన విషయమే వారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్ళారు. జైలు శిక్ష అనుభవించి దాన్ని ఆనందంగా స్వీకరించడం జరిగిందనీ మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అటువంటి మహనీయునికి 1924 లో భారతీదేవితో వివాహం జరిగింది. 1923 లో రైతు సంఘం కూడా స్థాపన చేశారు. 1925 లో జాతిపిత మహాత్మా గాంధీగారిని మొట్టమొదటగా కలుసుకోవడం జరిగింది. వారు మంచి ఆర్థిక శాస్త్రవేత్త. 1928 లో అప్పుడు వున్న ఉమ్మడి రాష్ట్రము అయిన మద్రాసు గవర్నమెంటులో ఆర్థిక సలహాదారుగా పనిచేశారు. మొట్టమొదటగా 1930 లో దేశ స్వాతంత్ర్యం గురించి సత్యాగ్రహంలో పాల్గొనడం జరిగింది. అదే విధంగా 1942 లో క్విట్ ఇండియా మూవ్‌మెంటులో పాల్గొనడం జరిగింది. 1947 నుండి 51 వరకు కూడా వారు కాంగ్రెస్ పి.సి.సి. అధ్యక్షులుగా వున్నారు. ఆచార్య రంగాగారు స్వాతంత్ర్య సమరయోధులుగా స్వాతంత్ర్యంకొరకు పోరాటం జరిపారు. దేశంలో స్వతంత్ర్యం వచ్చిన తరువాత 60 సంవత్సరాలు పార్లమెంటేరియన్‌గా వున్నారు. కాని ఎప్పుడు మంత్రిపదవి గాని, ముఖ్యమంత్రి పదవి గాని కావాలని ఆశించలేదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వారు మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా విద్యనభ్యసించారు. వారు ముఖ్యంగా రైతుల గురించి, రైతు కూలీల గురించి, కార్మికుల గురించి, పేద ప్రజల గురించి బలహీనవర్గాల గురించి ఏ విధంగా సహాయపడాలో, ఏ విధంగా కార్యక్రమాలు తీసుకోవాలో అనే విషయంలో ఆయన సతీమణి శ్రీమతి భారతీదేవిగారు సహాయపడేవారు.

11.20 ఉ. ముఖ్యంగా వారు రైతు సంఘం ఏర్పాటుచేసి, రైతులకు స్ఫూర్తి కలిగించి వారి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. వారు 8వ తారీఖునాడు మనలను వదిలి పరలోకాలకు తరలివెళ్ళినప్పుడు, వారి అంతిమ యాత్రలో మేము కూడా పాల్గొనడం

జరిగింది. అక్కడ చిన్న పిల్లలనుండి పెద్దవారి వరకు తమ స్వంత బంధువును కోల్పోయి నట్లుగా భావించడం నేను గమనించాను. వృద్ధులు తమ సహచరులను కోల్పోయినట్లు గాను, యువకులు తమ సలహాదారుని కోల్పోయినట్లుగాను బాధపడడం, ఆ బాధాకర దృశ్యం నేను గమనించడం జరిగింది అధ్యక్షా. వారు అనారోగ్యానికి గురిఅయి కొంత కాలంగా బాధపడడం జరిగింది. వారికి 1991 వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం 'పద్మ విభూషన్' బిరుదునిచ్చి సన్మానించడం జరిగిందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. పార్లమెంటేరియన్‌గా 50 సంవత్సరాల కాలం పూర్తి చేసినప్పుడు 'బెస్ట్ పార్లమెంటేరియన్'గా శ్రీమతి ఇందిరా గాంధీ ఆయనను సన్మానించిన విషయం కూడా ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆచార్య రంగాగారు మన మధ్య లేని కొరత మన రాష్ట్రానికే కాకుండా, దేశం మొత్తానికి తీరని లోటు. వారి మరణం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారు చనిపోయినందుకు మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, నాగలి పట్టిన రైతును దేవునిగా భావించిన ఆచార్య రంగాగారు అస్తమించారు. ఈనాడు శాసనసభా సమావేశంలో అత్యంత న్యాయసమ్మతంగా ముఖ్యమంత్రిగారు ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టడం, మనమంతా ఆయన గురించి కొద్దిసేపు మననం చేసుకొన్న తరువాత సభను ఎడ్జర్న్ చేయడానికి అంగీ కరించారు. సమయోచిత నిర్ణయం తీసుకొన్నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తూ, వారు సభను వాయిదా వేయడాన్ని బలపరుస్తున్నాను.

ఆచార్య రంగాగారు గొప్ప దేశభక్తులు. స్వాతంత్ర్యోద్యమంలోని అన్ని ఘట్టాలలో పాల్గొన్న మహానాయకుడు వారు. గొప్ప మేధావి. అధ్యక్షా, సుదీర్ఘ రాజకీయ జీవితంలో దాదాపు 60 సంవత్సరాలపాటు పార్లమెంటరీ చరిత్రలో భాగస్వామి అయి, గిన్నీస్ బుక్‌లోకి కూడా ఎక్కి, ఏ పదవిని ఆశించకుండా – ఆయన కొంచెం రాజీపడితే పదవులు వచ్చేవి – అవసరమైతే తన సిద్ధాంతం కోసం, తాను నమ్మినదానికోసం, వేరే పార్టీలు పెట్టారే తప్ప ఎవరితో రాజీ పడలేదు. లేనట్లయితే ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించగలిగేవారు. అటువంటి సంకుచిత భావాలలో కాకుండా, దేశం యొక్క విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారు ఉద్యమాలలో పాల్గొన్నారు. నేను చదువుకునే రోజుల్లోనే పొలిటికల్ క్లాసెస్ అనే కాన్సెప్టును రాజకీయ నాయకులకు, సంఘ సేవకులకు తీసుకువచ్చింది ఆచార్య రంగాగారే. ఆయన తన స్వస్థానమైన నిడుబ్రోలులో రాజకీయ క్లాసెస్ పెట్టారు. ఆ తరువాత కృష్ణా, ఖమ్మం జిల్లాల బార్డర్ అయిన తురికిపాడులో పెట్టిన క్లాసులకు నేను కూడా హాజరయినాను. కమ్యూనిస్టు నాయకులు కూడా ఆయన పెట్టిన క్లాసులకు అటెండ్ అయిన ఘటనలు వున్నాయి. కొన్ని విషయాలలో డిఫర్ అయివుండవచ్చు. చరిత్రలో చాలా విషయాలలో డిఫర్ అయినప్పటికీ, అందులో తిరిగి పునరాలోచన చేయవలసిన అంశాలు వున్నప్పుడు మనం ఆలోచన చేయవచ్చు. రైతులకు సంబంధించినంతవరకు, కొన్ని

అభిప్రాయబేధాలతో మాతో విబేధించే పరిస్థితి వుండేది. ఆయన కొన్ని విషయాలలో మాతో విబేధించినా ఆయన పట కమ్యూనిస్టు పార్టీ వారికి గౌరవం, అభిమానం వుండేవి. ఆనాడు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రెండే వుండేవి. ఆ తరువాత ప్రకాశం పంతులుగారి భాగస్వామ్యంలో ప్రజాపార్టీ, రాజాజీగారి భాగస్వామ్యంలో స్వతంత్ర పార్టీలో భాగస్వామ్యం వహించారు. తరువాత తిరిగి నేషనల్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయన కొన్ని సందర్భాలలో కొన్ని పార్టీలతో డిఫర్ అయినప్పటికీ, ఇతరుల యొక్క వ్యక్తిత్వాన్ని గౌరవించే శాంత స్వభావం ఆయనది. అనేక వర్గాల ప్రజలు ప్రేమాభిమానాలు ఆయనకు వున్నాయి. నేను చదువుకునే రోజుల్లో స్లోగన్స్ యిచ్చేవారు 'రైతురంగా, కూలీ రంగా' అని. నాకు ఆశ్చర్యంగా వుండేది. రైతులకు, కూలీలకు కూడా రంగా ఏమిటి అనుకునే వాడిని. ఆయన రైతు కాంగ్రెస్, కూలీ కాంగ్రెస్, చేనేత కాంగ్రెస్ కూడా పెట్టారు. ఆయనకాలంలో అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడడం కోసం నేను ఫలానా వర్గానికి చెందిన వాడిని, ఫలానా వర్గానికి వ్యతిరేకిని అనేది కాకుండా, అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడానికి, ఎవరికి బాధలు వుండే వారి బాధల పరిష్కారానికి చారిత్రక బాధ్యత నిర్వహించిన మహా మనిషి ఈనాడు మన మధ్యలేకుండా పోయారు. నేను ఇంతకుముందే చెప్పినట్లు ఆయనకు పదవులు ప్రధానం కాదు, విధానాలే ప్రధానం. ఎంతో విలువైన రాజకీయ జీవితం గడిపిన మహాయోధుడిని మనం కోల్పోయాము.

అధ్యక్షా, యాంటీ జమీందారి స్ట్రగుల్‌లో ఆయన పాత్ర తక్కువది కాదు. ఈనాడు ల్యాండ్ రిఫార్మ్స్ మేము చెప్పిన పద్ధతుల్లో కొందరు అంగీకరించకపోయినా, జమీందారీ వ్యతిరేక పోరాటంలో మేము కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ తరఫున పలాస నుండి ఇచ్ఛాపురం దాకా, అక్కడినుండి మద్రాసు దాకా పాదయాత్రలు చేశాము. వారు కూడా తాము నమ్మిన సిద్ధాంతాలకొరకు పాదయాత్రలు చేశారు. జమీందారీ వ్యతిరేక పోరాటంలో ఆయన పాత్రను మనం మరువలేము. ఆయన ఏ పార్టీలో వున్నారనే అంశం కాకుండా గొప్ప మానవతావాది, జాతీయవాది, దేశభక్తుడు ఈనాడు మన మధ్య లేరు. ఆయన చనిపోయే కాలంలో మేము దగ్గర వుండి చూడలేకపోయినా, అనేక సందర్భాలలో ఆయనను చూసే భాగ్యం లభించింది

ఆచార్య రంగాగారి మరణం పట్ల భారతీయ కమ్యూనిస్టు పార్టీ తరఫున మా సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు, వారు పనిచేసిన పార్టీ వారికి తెలియజేస్తూ, ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 11.30 శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, ఆచార్య రంగాగారి మృతికి సానుభూతి తెలుపుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఆనాటి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న అనేకమందిని ముఖ్యంగా యువతను ఉత్సాహ పరిచి, స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకొనిపోయిన అనేకమంది వృద్ధ నాయకులు ఒకరొకరు పండుటాకుల్లాగా రాలిపోతున్న వారిలో ఆచార్య రంగాగారు కూడా ఒకరు అయ్యారు ఆచార్య రంగా గురించి చాల వివరాలు చెప్పారు. నేను అట్టి వివరాల్లోకి పోను. ఆనాడు తెలంగాణాలో ముఖ్యంగా నిజాం సంస్థానంలో సభలు పెట్టుకొనే హక్కులను హరించివేసిన నిరంకుశ రోజుల్లో తెలంగాణా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన తునికపాడు (కృష్ణా జిల్లా) లో రైతులకు సంబంధించిన విషయాలను బోధించడానికి రైతాంగ విశ్వ విద్యాలయాన్ని స్థాపించడం జరిగింది. నేను కూడా ఆ క్లాసులకు వెళ్ళాను. నాతోబాటు రాయలసీమకు చెందిన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి కూడా పాల్గొన్నారు.

రంగాగారు ఏ విషయాన్ని అయినా విశదీకరించడంలోనూ, చెప్పడంలోనూ ఆయనకు ఆయనే సాటి అనేక విషయాల్లో ఆయన నిష్ణాతుడు. అందుకనే అతన్ని ప్రొఫెసర్ రంగాగా పిలుచుకొనే వాళ్ళం. ఆనాడు విదేశాలకు వెళ్ళి చదువుకొని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారిలో ఆచార్య రంగాగారు క్రియాశీలక పాత్ర వహించారు. ఆయనతో రాజకీయంగా విభేదించినా, తెలంగాణాలోని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు చాల మంది ఆయన నిర్వహించిన రైతాంగ విశ్వవిద్యాలయంలో నడిపిన క్లాస్‌లకు హాజరయ్యారు. నేను అప్పుడు చిన్నకుర్రవాడిని. నాకు అప్పుడు అంతగా తెలిసినా, తెలియక పోయినా ఉత్సాహంతో, తెలంగాణాలో అవకాశం లేకపోవడం వల్ల, నేను అక్కడకు వెళ్ళి పాల్గొనడం జరిగింది. మిత్రులు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు, ఆచార్య రంగాగారిని "రైతు రంగా", "కూలీ రంగా", "విద్యార్థి రంగా' అని ఏ రంగానికి సంబంధించిన వాడు ఆ రంగం పేరుతో ఆయన్ని పిలిచేవారు. ఆయా రంగాల సమస్యలను -ఫోకస్ వేసి, అన్ని వర్గాల ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేటట్లు చేశారు ఇలాంటి మహా నాయకులు చాల అరుదు.

పెద్దలు రంగాగారి మృతికి సానుభూతి తెలియపరుస్తూ, వారికి నివాళులు అర్పిస్తున్నాను. దేశ స్వాతంత్ర్యం కోసం చివరి నిమిషం వరకు, విద్యార్థి దశ నుంచి, పెద్ద ఉన్నత కుటుంబంలో ఉండి కూడ, మొన్న మొన్నటి వరకు చురుకుగా ఆయన పాల్గొన్నారు. వారు సాధించి పెట్టిన దేశ స్వాతంత్ర్యాన్ని మనమందరం కలిసి పరిరక్షించుకోవడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని నేను భావిస్తున్నాను మా పార్టీ తరపున వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, వారి మృతికి జోహార్లు చెపుతూ, వారి కుటుంబ సభ్యులకు కూడ సానుభూతిని తెలియచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

12 జూన్, 1995. సంతాప తీర్మానం: ప్రొఫెసర్ ఎన్. జి. రంగాగారి మృతిపట్ల సంతాపము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, పొరపాటున ఈనాటి అజెండాను సభ్యులందరికీ అందచేసినప్పటికీ, ప్రొఫెసర్ రంగాగారి మరణం పట్ల తీర్మానాన్ని ప్రవేశ పెట్టే అంశానికి ప్రాధాన్యత ఇచ్చి మిగతా అజెండాను 15వ తేదీకి వాయిదా వేసి ఈ అంశాన్ని చేపట్టే అవకాశం కల్పించినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

ఆచార్య రంగాగారి జీవితం గురించి చాల మంది పెద్దలు అనేక వివరాలు చెప్పడం జరిగింది. ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పార్లమెంటేరియన్. అనేక పార్టీల వారి మన్ననలు పొంది నటువంటి వృద్ధుడు. తన నిత్య జీవితంలో క్రమశిక్షణను పాటించి, అనేక సంవత్సరాలు జీవించి, సహజంగా వృధ్ధాప్యంలో వచ్చే బాధలతో ఆయన మరిణించడం

ఈనాడు రాష్ట్రంలో ఈ రాష్ట్ర ప్రతినిధిగా భారతదేశంలో వ్యవసాయదారుల యొక్క సమస్యల గురించి ఆయన పోరాడిన విధానం అడుగడుగున అందరికి జ్ఞాపకం వచ్చే విధంగా రంగాగారి జీవితం మనకు అద్దం పడుతుంది. అటువంటి నాయకుడి మృతికి సంతాపం తెలియచేస్తున్న సందర్భంలో వారి మంచితనాన్ని, నీతిని మనం స్పూర్తిగా తీసుకొందాం. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మరణం అన్నది సహజం. కాని "గీత"లో చెప్పినట్లుగా -

"నయనం ఛిన్దంన్తి శస్త్రాణి
నయనం దహతి పావకం:
నచ్చైనం క్లేదయంత్యాపో
నశోషయతి: మారుత:",

శరీరానికి చావు ఉంది కాని, ఆత్మకు చావు లేదు. వారి మృతికి సంతాపం తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమర్థిస్తున్నాను.

---

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب اسپیکر اب جو چیف منسٹر صاحب نے جو تعزیتی قرارداد
پروفیسر این جی رنگا کی موت پر پیش کیا ہے میں اور ہماری پارٹی ایم بی ٹی کی جانب سے تعزیتی قرارداد میں برابر کے
شریک ہیں جیسا کہ ابھی ہمارے مقررین نے کہا کہ این جی رنگا ایک بڑے پارلیمنٹرین تھے آج اگر واقعی تعزیت کرنا ہے تو
انکے اچھے کاموں کو سامنے رکھتے ہوئے ہندوستان کی جمہوریت میں جو خرابیاں پیدا ہو رہی ہیں اسکو دور کرنا چاہیئے۔
این جی رنگا صاحب نہ صرف آندھرا پردیش بلکہ سارے ہندوستان میں انکی ایک ہسٹری ہے۔ ایک صدی سے انکی تاریخ

جڑی ہوئی ہے۔ انکی ۶۰ سالہ پارلیمنٹرین زندگی ہمارے سامنے ہے۔ انکے جو اچھے کام تھے انکو سامنے رکھتے ہوئے ہندوستان کی بہتری کیلئے کام کرنا چاہیئے۔ انکی موت نہ صرف آندھرا پردیش بلکہ سارے ہندوستان کیلئے ایک غم خوار ہے۔ انکے افراد خاندان کے غم میں میں اور ہماری پارٹی برابر کی شریک ہے۔ پھر ایک بار ہمارے چیف منسٹر صاحب جو تعزیتی قرارداد پیش کی ہے میں اسکی تائید کرتا ہوں۔ اسپیکر صاحب آپ نے مجھے جو وقت دیا ہے اسکا میں شکریہ ادا کرتا ہوں۔

Sri Asaduddin Owaisi (Charminar):- Hon'ble Speaker Sir, with the death of Professor Ranga, the Nation has lost a great leader and freedom fighter. After the demise of Sri Morarji Desai, Professor Ranga epitomized political principles. He was a great Parliamentarian. He had political vision. His principles and vision forced him not to join the Central Cabinet of that time. The same economic principles which Professor Ranga wanted this Nation to have, are being now pursued. I extend my deep sense of sympathy to his Family. I thank your for giving me this opportunity.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, ఆచార్య రంగాగారి మృతికి సంతాపం తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ప్రొఫెసర్ రంగాగారి గురించి పెద్దలందరూ చెప్పడం జరిగింది. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 60 సంవత్సరాలపాటు పార్లమెంటేరియన్‌గా ఉన్నవాడు. గిన్నీస్ బుక్‌లో కూడా ఎక్కినవాడు. అది మన ఆంధ్రదేశానికే గర్వకారణం. వారు రైతాంగం గురించి, పల్లెసీమల అభివృద్ధి గురించి ఎన్నో ఉద్యమాలు నడిపి, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశారు. కాబట్టి ఈ సందర్భంగా వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, గ్రామ సీమల అభివృద్ధి కొరకు, ముఖ్యంగా రైతుల అభివృద్ధి కొరకు, రైతుల ఆర్థికంగా బలపడేందుకు ఆలోచించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా డి.పి.ఎఫ్. తరఫున బలపరుస్తూ, వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Hon'ble Speaker Sir, we also support the Resolution proposed by the Leader of the House. Sir, Freedom Fighters are leaving us and no doubt they deserve gratitude of this House. An eminent Parliamentarian like Professor Ranga, though not personally known to my

generation, has the versatility to get elected from various Constituencies throghtout the State. I think, there were a few of such people. He represented Tirupati, Chittoor, Srikakulam and Guntur constituencies. His life was full of struggle not only during pre-Independence but after Independence. He as a person conscious about weavers' problems and the problems faced by agriculturists. He was a person who believed in free-enterprise to the extent of even going on record against the Land Ceiling Laws. He had, no doubt, been the recipient of many Awards during his life time including Padmabhushan. He was never after power. Such type of individuals are very few and the Country has lost a great individual with the demise of Acharya Ranga. I also associate myself with this Resolution and I pray God that his soul rest in peace.

11.40 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆచార్య రంగాగారు 1900వ సంవత్సరం నవంబరు 7వ తేదీన పుట్టారు. పూవు పుట్టగానే పరిమళిస్తుందనే విధంగా చిన్న వయసులోనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. 20వ ఏట ఆయన మెట్రిక్ పాసయ్యారు. 23వ ఏట రైతు సంఘం స్థాపించడం జరిగింది. 24 - 25 సవంత్సరాల వయసులో దక్షిణ భారత దేశంలో చేనేత పరిశ్రమల స్థితిగతుల గురించి సర్వే నిర్వహించారు. 25వ ఏట గాంధీగారిని కలిసి వారితో సన్నిహిత సంబంధం ఏర్పరుచుకున్నారు. 27లో పచ్చియప్పన్ కాలేజిలో ఛీఫ్ ప్రొఫెసర్‌గా జాయిన్ అయ్యారు. 28వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వంలో ఆర్థిక సలహాదారుగా జాయిన్ అయ్యారు. అప్పటి నుంచి వారి రాజకీయ జీవితం ప్రారంభమైంది. 30లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నిక అయి, తర్వాత క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాలుగా పార్లమెంటు మెంబరుగా వుండి గిన్నీసు బుక్ రికార్డు అధిగమించారు. అంతేకాకుండా వీరు ఎకనామిక్స్ ఆన్ హేండ్లూమ్స్ మీద రీసెర్చి ఆర్టికల్ సమర్పించి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో డిలిట్ డిగ్రీ సాధించారు. వీరు రాజకీయలలో ట్రైనింగ్ క్లాసెస్ పెట్టి క్రమశిక్షణ నేర్పిన మొట్టమొదటి వ్యక్తి. రాజకీయాలలో ట్రైనింగ్ ఏమిటా అని చాలామంది అనుకున్నారు. ఆవిధంగా వారు వేలాదిమంది రాజకీయ కార్యకర్తలను తయారుచేశారు. ఎన్నడూ కూడా వారు ప్రిన్సిపల్స్‌కు కాంప్రమైజు కాలేదు. వీరు 'కృషిలోక్' అనే పార్టీ పెట్టారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతుల్ని చేశారు. స్వాతంత్రోద్యమమే కాకుండా రైతాంగ పోరాటం, జమీందారీ వ్యతిరేక ఉద్యమం, హరిజన పోరాటం, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం, రాయలసీమ

క్షామనివారణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, భూమిశిస్తు వ్యతిరేకోద్యమం, వయోజనవిద్య భూసంస్కరణల ఉద్యమం, గ్రంథాలయోద్యమం వంటి అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతుల్ని చేశారు. 6 దశాబ్దాలుగా పార్లమెంటు సభ్యుడిగా వున్నప్పటికీ ఎన్నడూ మంత్రి కాలేదు. రాజకీయాలలోనే వుంటూ అధికారంలోకి రాకుండా వున్న ఘనత వారికి దక్కింది.

వీరు ఎన్నో పుస్తకాలు వ్రాశారు. ఆ విధంగా రాష్ట్రానికి, దేశానికి ముఖ్యంగా రైతాంగానికి ఎంతో సేవ చేసిన ఏకైక వ్యక్తి ఆయన. అలాంటి గొప్ప నాయకుడిని పోగొట్టుకోవడం దేశానికి ఎంతో తీరని లోటు. పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక తప్పదన్నట్లు, వారు 95 సంవత్సరాల సుదీర్ఘ జీవితాన్ని గడిపి మనకు దూరమయ్యారు. ఏదిఏమయినప్పటికీ మన రాబోయే తరాల వారికి వారి జీవితము, ఆశయాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశిస్తూ ఆ విధంగా వుండాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– స్పీకర్ సర్, సభానాయకుడు ప్రవేశపెట్టిన ఆచార్య రంగాగారి మృతికి సంతాపతీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తూ, చెప్పేదేమి టంటే, నాకంటే ముందు పెద్దలు వారి జీవితం గురించి చాలా చెప్పారు. అధ్యక్షా, ప్రస్తుత రాజకీయాల మీద అనేక విమర్శలు వస్తున్నాయి. రాజకీయ విలువలు తగ్గిపోతున్నాయన్నది ఒప్పుకోక తప్పదు. రంగాగారి జీవితం, వారి త్యాగాలు, వారి ఉద్దేశ్యాలు ఒకసారి చూస్తే అన్నిటికంటే ముఖ్యంగా ఒక రాజకీయ నాయకుడికి ఉండవలసిన లక్షణాలన్నీ, నూటికి నూరుపాళ్ళూ వారిలో వున్నాయని చెప్పక తప్పదు. ఎన్నో ఉద్యమాలు నడిపి, రైతుల సమస్యలపై పోరాడి సఫలీకృతం కావడం చాలా కష్టమైన పని. ఆ విధంగా ఉద్యమాలు నిర్వహించి దేశ వ్యాప్తంగా రైతుల సమస్యలపై విజయం సాధించిన వ్యక్తులను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. అటువంటి మహానాయకుడు మన మధ్య లేకపోవడం మన రాష్ట్రానికే కాదు, యావత్ దేశానికి తీరని లోటు. వారెంతో దూరదృష్టితో మన దేశంలో సంస్కరణలు తీసుకురావాలని కోరుకున్నారు. జమీందారీ పద్ధతి పోవాలి, అది నశించాలని కోరుకొన్నారు. అధికారం సంపాదించడం కోసం రాజకీయ పార్టీల నాయకులు, పార్టీలు ఎన్నో ఇబ్బందులు పడుతూ వుంటారు. ప్రయత్నాలు చేస్తూ వుంటారు. అటువంటి వాటి జోలికి పోకుండానే వారి 60 సంవత్సరాల సుదీర్ఘరాజకీయ జీవితం గడిచిపోయింది. జవహర్‌లాల్ నెహ్రూగారు తమ క్యాబినెట్‌లోకి ఆహ్వానిస్తే తాను ఒక ప్రజాప్రతినిధిగా వుంటూనే దేశానికి సేవ చేస్తానని, దేశానికి సేవ చేస్తూ, అన్యాయాలను ఎదుర్కొంటూ, విప్లవాత్మకమైన మార్పుల కోసం జీవితాంతం పనిచేశారు. వారి ఆదర్శాలను తీసుకోవాలి మనం. అధికారాలకు దూరంగా వుంటూనే రైతులకు, పేదలకు సేవ చేయవచ్చునని నిరూపణ చేశారాయన. వారికి మాపార్టీ తరపున సంతాపం తెలియచేస్తూ, కాంగ్రెసు పార్టీలో ఉండి వారు ఒక మహానాయకుడిగా ఎదిగిపోయినందుకు కాంగ్రెసు పార్టీ గర్వపడుతోందని

తెలియజేస్తున్నాను. కాంగ్రెసుపార్టీయే కాదు, దేశంలో వున్న అన్ని జాతీయపార్టీలు వారి యెడల ఎంతో గౌరవంతో వారి ఆదర్శాలను ఆచరణలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాయని, భావిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 11.50 శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, గౌరవనీయులు, అన్ని పక్షాలవారు ఏకగ్రీవంగా కీర్తిశేషులు రంగాగారి పట్ల వారికి వున్న గౌరవాన్ని చటారు. అందుకు ప్రభుత్వపరంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే అందరిదీ ఒకేమాట. ఒకే విధానం. గొప్ప వ్యక్తిని కోల్పోయాము. మన రాష్ట్రానికి, రాష్ట్ర ప్రగతికి, రాజకియానికి లోటు వుందని అందరూ భావించినందుకు నాకు ఆనందదాయకంగా వుంది. ఒక ముఖంగా అబినందిస్తూ, ఒక ముఖంగా వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించినందుకు అబినందిస్తున్నాను. ఆయన విధానం, ఆలోచన, అభిమతం, ధ్యేయం అంతా రైతుల కోసం అని అందరూ చెప్పారు. అందుకే ఆయన 'రైతు రంగా' అయ్యారు. రైతు కుటుంబంలో పుట్టి నిస్వార్థమయిన సేవ ప్రజలకు చేశారు కాబట్టి మీరందరూ ఏకగ్రీవంగా అభిమానించారు. ఒక రూరల్ యూనివర్సిటీ అభిప్రాయం ఉంది. దానికి ఆచార్య రంగాగారి పేర ఆచార్య రంగా గ్రామీణ విశ్వవిద్యాలయం అనే పేరిట ప్రభుత్వం నిర్మిస్తుంది అని సవినయంగా తెలియజేస్తున్నాను. అది గుంటూరు జిల్లాలో వారియొక్క నివాసం. అందరికి సంబంధించిన వ్యక్తి అయినా, వారు పుట్టింది గుంటూరులో కాబట్టి వారి గౌరవార్థం గుంటూరు నగరంలో వారి శిలాశిల్పం ఒకటి నిర్మించడం జరుగుతుంది. దానిమట్టా వారి సిద్ధాంతాలు అందరికి తెలియజేసే విధంగా ఆదర్శవంతంగా వుంచబడతాయి అని మనవిచేస్తున్నాను. అదేవిధంగా అందరం ఏకగ్రీవంగా అభినందించాము కాబట్టి ఈ శాసనసభలో వారియొక్క పోర్ట్రెయిట్‌ను పెట్టాలనే నిర్ణయం తీసుకున్నామని సవినయంగా మనవిచేస్తున్నాను. మనవారిని గౌరవించడం మనవిధానం కాబట్టి ఈవిధంగా గౌరవించుకుంటున్నాము. ఈ విధంగా అభినందించుకుంటున్నాము. వారి గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీ అందరికీ తెలియజెస్తూ, రంగాగారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి పట్ల నాకున్న గౌరవభావం ప్రదర్శిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్ష మహాశయా, క్విట్ ఇండియా ఉద్యమంలో రంగాగారితో, విద్యార్థి దశలో ఉండగా ఆ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లినవాడిని నేను. స్వాతంత్ర్యం గురించి మాట్లాడినప్పుడు నేను వారి గురించి కొద్దిగా మాట్లాడకుండా ఉంటే అన్యాయం చేసినట్లు అవుతుందని మీవద్ద సమయం తీసుకుంటున్నాను.

అధ్యక్షా మహాశయా, మన సమాజంలో వున్న తారతమ్యాలను దృష్టిలో పెట్టుకొని, సామ్రాజ్య వ్యతిరేక జాతీయ విధానానికి నాయకత్వం వహించి, జాతి విముక్తికోసం

సామ్రాజ్యవాద జాతివిముక్తి కోసం అందులో ప్రజల పాత్ర గురించి, హరిజనుల ఉద్యమం వంటి ఉద్యమాలను వారు చేశారు. రంగాగారు గ్రామీణ ప్రజానీకం అందిరినీ కూడా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో, రైతు ఉద్యమం నిర్మాణం చేసి, వ్యవసాయం ఉద్యమం, చేనేత ఉద్యమం, పేదవర్గాల ఆర్థిక పరిస్థితిపై ఉద్యమం తీసుకురావడంలోనూ ఆచార్య రంగాగారి పాత్ర ఎంతో ముఖ్యమయింది అని మనవిచేస్తున్నాను. సమాజంలో వచ్చే చైతన్యంతో పేదప్రజలకు, బడుగువర్గాల, వెనుకబడిన వర్గాలవారు ఏకంకావాలనే ధ్యేయంతో ప్రబోధం చేసి, ప్రచారం చేసినవారు, దానికోసం నిలబడి, త్యాగం చేసినవారు ఆచార్య రంగా అని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు రంగాగారి గౌరవార్థం ప్రవేశపెట్టిన అన్ని ప్రపోజల్స్‌ను హృదయపూర్వకంగా నేను, నా పార్టీ కూడా బలపరుస్తుందని తెలియజేస్తున్నాను. ఈనాడు మన అసెంబ్లీలో చూస్తే, బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న దేశభక్తులలో గానీ తెలంగాణా పోరాటంలో పాల్గొన్న దేశభక్తులుగాని మొత్తం ఇంకా 5 మంది మాత్రమే వున్నారు. ఒకరి తరువాత ఒకరం వెళ్ళిపోతున్నాము. తప్పులేదు. అది సహజం. ఇదే సందర్భంలో దేశభక్తులను గౌరవించి, మన శాసనసభలో వారు దేశ మహానాయకులు కాబట్టి ప్రత్యేకమయిన ప్రాముఖ్యతను ఇచ్చి ఈ తీర్మానం ప్రవేశపెట్టినందుకు, అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు, వారిని అభినందిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానం హృదయపూర్వకంగా బలపరుస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు నమస్కారం తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, ఎన్.జి. రంగాగారు పరమపదించిన సందర్భంగా గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం బలపరుస్తూ, ఈసభలో నాకన్నా ముందు మాట్లాడిన పెద్దలు చెప్పినట్లుగా ఉన్నత విద్యను అభ్యసించి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడుగా, ప్రముఖ గాంధేయ వాదిగా అభ్యసించి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడుగా, ప్రముఖ గాంధేయవాదిగా మహాత్మాగాంధీతో కలిసి పనిచేసిన ఆచార్య ఎన్.జి. రంగాగారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి పార్లమెంటు నియోజకవర్గంలోనే నా శాసనసభ నియోజకవర్గం ఉంది కాబట్టి రెండుసార్లు వారి గెలుపుకోసం కృషిచేసే మహాభాగ్యం నాకు కలిగిన పరిస్థితి ఉంది. ఎందుకంటే వారు ఈ దేశంలో వున్న రైతులకోసం, చేనేత కార్మికుల కోసం సమాజంలో బడుగువర్గాల కోసం పాటుపడినవారు కాబట్టి వారికోసం కృషిచేయడం జరిగింది. గత పది సంవత్సరాలుగా వారితో నాకు చాలా సన్నిహిత సంబంధం ఉంది. వారు అప్పటి రాజకీయాలనే కాక మారిన రాజకీయాల గురించి కూడా ఎంతో చక్కగా వివరించడం జరిగేది. అంత వయస్సులో కూడా ఎంతో జ్ఞాపకశక్తి ఉండి, చనిపోయే మూడు రోజుల ముందు కూడా చూడడానికి వెళ్ళినప్పుడు బాగానే మాట్లాడుతూ వున్నారు. 100 సంవత్సరాలు పూర్తిచేసుకుంటారు అని భావించాము. గత పది సంవత్సరాలుగా వారిని రెగ్యులర్‌గా కలుసు కోవడం జరిగేది. ఎన్నో రాజకీయ సలహాలు పొందిన పరిస్థితి ఉంది. అటువంటి వ్యక్తి లేకపోవడం రైతువర్గాలకు ఎంతో లోటు. నియోజకవర్గంలోకి వెళ్ళినప్పుడు బోర్లు ఇప్పించమని ఇంకా ఇటువంటివి కోరినప్పుడు నేను ప్రజలనుండి ఎన్నిక అయి ప్రజా

సమస్యలను పార్లమెంటులో ప్రతిబింబించే విధంగా, ఆ విధాన నిర్ణయాలలో పాలుపంచుకుంటానే తప్ప ఇటువంటి చేయించననే నిస్వార్థ రాజకీయ మహారుషి ఆయన. దేశ విధానాల గురించి, ప్రముఖ పార్లమెంటేరియన్ సిద్ధాంతాల గురించి పార్లమెంటులో మాట్లాడడం కోసం పోటీచేస్తున్నాను తప్ప వాటర్ స్కీములు, రోడ్లు అనేవి మునిసిపల్ కౌన్సిలర్లు, శాసనసభ్యులు చూసుకునే పరిస్థితి ఉందని నిర్మొహమాటంగా చెప్పి ప్రజలకోసం పోరాడిన
12.00 మ. నిస్వార్థ జీవి. ఆయన ఈ రోజున మన మధ్యన లేకపోవడం భారత దేశానికి, రైతు వర్గానికి, ముఖ్యంగా చేనేత కార్మికులకు తీరని లోటుగా భావిస్తూ వారికి, వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :– అధ్యక్ష మహాశయా, ఆచార్య రంగాగారు – ప్రొఫెసర్ రంగా, ఆచార్య రంగా, రైతు రంగా, పార్లమెంటేరియన్ రంగా – అని అనేక విధాలుగా బహుముఖ ప్రజ్ఞ కలిగిన శక్తిశాలి, ఒక రత్నం రాలిపోయిన సందర్భంగా మనం సంతాప తీర్మానాన్ని చర్చిస్తున్నాము, ఆమోదించుకుంటున్నాము. ఇది ఒక గొప్ప సంస్కృతి. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానము, ఆ తరువాత వారు ఈ సందర్భంగా ప్రభుత్వపరంగా చేపట్టబోయే చర్యల గురించి వివరించడం మన సంస్కృతీ సాంప్రదాయాలలో ఒక మాణిక్యంగా వెలుగొందుతుంది. మీకు తెలియంది కాదు సంస్కృతీ సాంప్రదాయం చరిత్రలో తరతరాలుగా నడుస్తూ ఉంటుందంటే మానవుల జీవిత రూపంలోనే ఉంటుంది తప్ప పుస్తకాల రూపంలో చాలా తక్కువ. మానవుల జీవితాలే పుస్తకాలకు ఎక్కి, కవిత్వంగా చరిత్రగా మారుతుంది కాని, దాని వెనుక ఉండేది మానవునియొక్క వ్యక్తిగత జీవితం, సంఘంపట్ల, సమాజంపట్ల సమస్యలపట్ల, సమస్య పరిష్కార విధానం పట్ల వారికి ఉండే పరిశుద్ధతమైన అవగాహన అదే సంస్కృతిలో ప్రధానమైన భాగంగా వుంది. అనేక రంగాలలో ఉండే సంస్కృతులలో, రాజకీయ సంస్కృతిలో బహుశ ఆచార్య రంగాగారు ఆంధ్ర దేశంలోనే కాదు, మొత్తం భారతదేశంలోనే అగ్రగణ్యమైన పాత్ర వహిస్తారు. వారిని మించిన వారు కొందరు ఉండవచ్చును కాని, వారు ప్రథమ శ్రేణికి చెందిన రాజకీయ సంస్కృతిని కొనసాగించిన మహానాయకులుగా నేను అర్థం చేసుకుంటున్నాను. ఆయనకు గల మూర్తీభవించిన దేశ భక్తి గురించి, దేశ భక్తిలో ఉండే విలువలను గురించి చర్చించ నక్కరలేదు. ఆయన జీవితంలో అన్ని రంగాలలో, వ్యక్తిగత జీవితంలో, నిరాడంబరత్వంలో, మాట్లాడే పద్ధతిలో, పదవులు కాంక్షించకపోవడంలో, మూర్తీభవించిన దేశభక్తిలో అనేక సందర్భాలలో వారి జీవితం భావితరాలకు చక్కని మార్గదర్శిగా పరిఢవిల్లుతుందని చెప్పడంలో సందేహం లేదు. అటువంటి మహాత్ముని రాజకీయవేత్తను కన్న ఆంధ్రదేశం కలకాలం యావత్ భారత దేశానికి తప్పకుండా ఋణపడి ఉంటుంది.

రంగాగారి గురించి పెద్దలు అందరూ చెప్పారు, నేను మళ్లీ చర్విత చరణం చేయదలచుకోలేదు. ప్రధానంగా అన్ని రంగాలలో, బహుముఖ జీవితాలలో వ్యవసాయం అనేది అన్నిటికంటె కొట్టొచ్చినట్లు కనిపించే ప్రధానమైన అంశం. రైతు ఉద్యమాలలో రైతుగా,

రైతు నాయకులుగా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నమాబోటి వారికి రంగాగారి జీవితం నిజంగా అత్యంత ఆదర్శవంతమైన జీవితం. ఇప్పుడే మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏనాడో మన ముఖ్యమంత్రిగారు యువకుడిగా ఉన్నపుడు ఎస్.ఐ. ఉద్యోగం కావాలని కోరితే వ్యవసాయం చేసుకోకుండా ఉద్యోగం ఎందుకని అన్నారట. ఈవాళ నిరుద్యోగులు నా దగ్గరకు వస్తే వారిని కూర్చోబెట్టి ఎకరం, రెండెకరాల పొలంతో సంవత్సరానికి రూ. 20,000 సంపాదించుకోవచ్చునని వివరించి చెప్పే పరిస్థితులలో ఉన్నామంటే 50 ఏళ్ళనాడు రంగాగారి మనసులో ఎంతటి స్పష్టమైన అవగాహన భారతదేశ యువకులపట్ల ఉన్నది అంటే, ఇంతకంటె సాక్ష్యం నిదర్శనం అక్కరలేదు. వ్యవసాయం గురించి ఆయన చాలా పరిశోధనలు చేశారు. పెరుగుతున్న జనాభా కలిగిన భారతదేశంలో వ్యవసాయం యొక్క పాత్ర గురించి స్పష్టంగా చెప్పారు.

వ్యవసాయం గురించి చెప్పేటప్పుడు మాబోటి కమ్యూనిస్టులకు ఈ 40, 50 ఏళ్ళలో ఆచార్య రంగాతో వ్యవసాయానికి సంబంధించిన సిద్ధాంతాలలో మౌలికమైన విభేదాలున్నా యనే విషయాన్ని చెప్పకతప్పదు. వ్యవసాయం అంటే, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలద్వారా, ఉత్పత్తి పెరుగుతుంది, సహకార వ్యవసాయాలద్వారానే ఉత్పత్తి పెరుగుతుందని సోషల్ దేశాలలో రుజువు అయిందని మేము చర్చిస్తూ ఉంటే, వాదిస్తూ ఉంటే, ఆయన నిర్మొహ మాటంగా ఖండించి, వ్యవసాయంలో అది సాధ్యపడదు, వ్యవసాయంలో వ్యక్తి తన మనసును, శక్తిని కుమ్మరించవలసి ఉంటుంది, అందుచేత వ్యక్తిగత వ్యవసాయం ప్రధానం అని, సమిష్టి వ్యవసాయంలో, సహకార వ్యవసాయాలద్వారా వ్యవసాయోత్పత్తులు, ఉత్పాదకతలులో పెరుగుదల సాధ్యం కాదని వాదించిన మహానుభావుడు. అటువంటి కాలంలో సోషలిస్టు వ్యవస్థలు కూలిపోయిన తరువాత అందులో వచ్చిన పొరపాటు పరిశీలిస్తూ ఉంటే, రంగాగారి ఆలోచన చాలావరకు వ్యవసాయం విషయంలో, ఉత్పత్తి విషయంలో, ఉత్పాదకత విషయంలో రైతుల యొక్క పాత్ర గురించి, వ్యక్తిగత పాత్ర గురించి ఆయన చేసిన ఆలోచన నిజంగా ఆదర్శవంతమైందిగా రుజువైందని చెప్పడానికి నాకు ఎటువంటి సంకోచము లేదు.

వ్యవసాయం వ్యక్తిగతమైనది. వ్యవసాయానికి సంబంధించిన ఉపకరణాలలో తప్పకుండా సహకార రంగాల ఋణాలు కాని, వ్యాపారం కాని, అమ్మకం కాని, ఎరువులు కాని – ఇటువంటి విషయాలలో సహకార క్షేత్రాలు పనిచేస్తాయి కాని అసలు వ్యవసాయమే సహకార పద్ధతిలో దిగ్విజయంగా ఉంటుందని నేను ఆలోచించింది నాకు పొరపాటనే కూడా ఇప్పుడు అనిపిస్తోంది. రంగాగారు చెప్పింది సరియైనదని యావత్ ప్రపంచమూ చెప్పిందని చెప్పడానికి నాకు సంకోచం లేదని నేను చెబుతున్నాను.

రంగాగారితో ఇప్పటికీ నాకు సైద్ధాంతికంగా మిగిలిన అభిప్రాయం – ఆయన ముకాసా విధానం పోవాలి, జమీందారి విధానం పోవాలి, జాగీర్దారీ విధానం పోవాలని ఆయన చక్కగా పోరాడారు, చాలా త్యాగాలు చేశారు, అందరమూ ఉద్యమాలలో

పాల్గొన్నాము, విజయవంతం చేయించాము. కాని వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఈ దేశంలో, కోట్లాది ప్రజలు ఒక ఎకరం, రెండెకరాలు కలిగి ఉన్న ఈ దేశంలో భూసంస్కరణలు పొరపాటని చెప్పి రంగాగారు వాదించారు. వ్యవసాయం మీద ఆయనకు గల మమత, మక్కువలవల్ల అసలు సంస్కరణ అంటూ అక్కరలేదు, సీలింగు వ్యవసాయం అంటూ అక్కర లేదు అని వారు చెప్పారు. యావత్ ప్రపంచం అనుభవంలో దానిని అంగీకరించడం లేదు. కొన్నేళ్ళనాడు రంగాగారు, నేను ఒక సభా వేదికపైన కూర్చుని చర్చ చేసిన సందర్భంలో నేను వారికి మనవిచేస్తే, వారు "నిజమే, ఈ దేశంలో పంపకం చేయండి కాని వ్యవసాయం ముఖ్యం, వ్యవసాయోత్పత్తి ముఖ్యం, మీరు భూములు పంపకం చేస్తే, అర ఎకరమో, పావు ఎకరమో పంపకం చేస్తే ఉత్పత్తి పెరగదు, ఉత్పాదకత పెరగదు" అన్నారు కాని, ఇప్పుడు పంపకాన్ని వెనుకటి రోజుల్లో వ్యతిరేకించినట్లుగా సిద్ధాంతరీత్యా ఇప్పుడు వ్యతిరేకించడం లేదు. అది మాకు సంతోషం కలిగించింది. భూసంస్కరణల యొక్క అవసరాన్ని, ఆవశ్యకతనూ సిద్ధాంతరీత్యా కూడా గుర్తించారు. భారత దేశంలో అనేకమందికి – అనేక మందికి కాకపోయినా, చాలా మందికి భారత రత్న అనే బిరుదు ఇచ్చారు. వ్యవసాయంపైన ఇంత ప్రగాఢమైన విశ్వాసం కలిగి, భారత దేశ వ్యవసాయానికి పోకతో ప్రాధాన్యత ఇచ్చిన రంగాగారికి పోష్ట్మమస్‌గా భారత రత్న బిరుదును ఇవ్వడం ఏవిధంగానూ వ్యతిరేకించవలసింది కాదు. అందుకు ఆయన నిజంగా అర్హులైన వారని మనవిచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియపరుస్తూ, రంగాగారి జీవితానికి సంబంధించిన బహుముఖ ప్రజ్ఞలను ఈ రాష్ట్రానికి, దేశానికి అందజేసే చర్యలను గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఇంకా ఆలోచించి సంపూర్ణమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.10 మ. మిస్టర్ స్పీకర్:– "గాంధేయవాది, అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ మరియు స్వాతంత్ర్య సమరయోధులు ప్రొఫెసర్ ఎన్.జి. రంగాగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు."

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు, గాంధేయవాది, రైతు నాయకుడు, రచయిత, పార్లమెంటేరియన్ అయిన శ్రీ ఆచార్య రంగాగారు 50 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యునిగా ఉన్నారు.

శ్రీ ఆచార్య రంగాగారు సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ మరియు కాన్స్టిట్యుయంట్ అసెంబ్లీ సభ్యునిగా ఉన్నారు. వీరు పార్లమెంటరీ జీవితంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నపుడు ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారి సమక్షంలో పార్లమెంటు సహచరులు వీరిని సత్కరించారు. వీరు లోక్‌సభలో 10 సంవత్సరాలపాటు డిప్యూటీ నాయకునిగా ఉన్నారు. వారు ఇంటర్ పార్లమెంటరీ యూనియన్, కామన్‌వెల్త్ పార్లమెంటరీ యూనియన్ వంటి ప్రపంచ వేదికలలో కీలక పాత్రవహించారు. వీరు మహాత్మాగాంధీ

నాయకత్వంలో బ్రిటిష్ పాలకులతో పోరాడి, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని పెక్కుమార్లు జైలు శిఖలు అనుభవించారు. సుదీర్ఘ రాజకీయ జీవితం గడిపిన శ్రీ ఆచార్య రంగాగారు ఏనాడూ పదవులను ఆశించలేదు. ఏడు దశాబ్దాల అవిశ్రాంతి రాజకీయ పోరాట యోధుడయిన శ్రీ ఆచార్య రంగాగారు గ్రామీణ రైతుల, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం పెక్కు ఉద్యమాలు చేపట్టి వారి అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పోరాటం సాగించారు.

గొప్ప మానవతా వాది, జాతీయవాది అయిన శ్రీ ఆచార్య రంగాగారు 1995, జూన్ 8వ తేదీన నిడుబ్రోలులోని ఆయన స్వగృహంలో మరణించారు. వీరి వయస్సు 95 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది)

మిస్టర్ స్పీకర్:- సభ తిరిగి రేపు ఉదయం గం. 8.30ని. లకు వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 13.6.95 ఉదయం గం. 8.30 ని.కు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం గం. 12.12. ని.లకు వాయిదా పడినది)